జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 24, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# ట్రిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా గొర్రెల మృతి

- అతివేగంగా గొర్రెల పైకి దూసుకువెళ్లిన టిప్పర్
- ప్రమాదంలో మృతి చెందిన 30 గొర్రెలు
- ప్రమాదం నుండి బయటపడిన గొర్రెల కాపరి
- టిప్పర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలింపు



వివరాలు 10లో..




# రైతుల సంక్షేమం కోసమే ఆత్మ కమిటీ

-బీదలకు పని చేసేందే కాంగ్రెస్

-పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



షీరాబాద్ జనవరి 23 ప్రజా జ్యోతి రైతులకు సంక్షేమ కోసమే ఆత్మ కమిటీ అని బీదలకు పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు బషీరాబాద్ మండలంలోని గుర్రాల అనంతమ్మ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నూతనంగా ఏర్పాటైన ఏటీఎంఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ చైర్మన్ రెడ్డి ఘనపూర్ పట్లోళ్ల శంకర్ రెడ్డి

వివరాలు 14లో..

# హెల్మెట్ ధరించడం భారం కాదు భద్రత

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

రైతు వేదిక నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ

రోడ్డు నియమాలతోనే ప్రమాదాల నియంత్రణ

9లో..



# ఢిల్లీ స్థాయిలో కంటోన్మెంట్ విలీనం కోసం ప్రయత్నిస్తా: మధు యాష్కీగౌడ్

-రిలే నిరహార దీక్ష శిబిరంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి సంఘీభావం ప్రకటిస్తున్న మధు యాష్కీగౌడ్



## శంషాబాద్ విమానాశ్రయంలో బుల్లెట్ కలకలం

- తిరుపతి నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద బుల్లెట్ స్వాధీనం
- మధ్యప్రదేశ్ కు చెందిన నాథూరామ్ గా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు



## రహదారి భద్రత అందరి బాధ్యత: సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సాయిమనోహార్

శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా

వివరాలు 6లో..



# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలి

**తుక్కుగూడ మంఖల్ శరవేగంగా అభివృద్ధి**

**ఫ్యూచర్ సిటీ ఈసిటీ,ఓ ఆర్ ఆర్ తో మారుతున్న ముఖచిత్రం**

**ప్రజలకు మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం**

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిమహేశ్వరం,**



**జనవరి 23,(ప్రజా జ్యోతి)**తుక్కుగూడ, మంఖల్ డివిజన్ నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భేటీ‌య్యారు.
ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంఖల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఓఆర?ర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాలని కే ఎల్ ఆర్ సూచించారు.

**ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి**

డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు. జిహెచ?ంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు. విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి– సోషల్ మీడియా వారియర్స్ కు కే ఎల్ ఆర్ సూచనరెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బీజేపీ, బి ఆర్ ఎస్ ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశం

**- మీడియాతో మాట్లాడుతున్న భానుకా నర్మద**



**బోయిన్ పల్లి, జనవరి 23. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సాధారణ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి బ్రిగేడియర్ రాజీవ్ (ప్రెసిడెంట్), కంటోన్మెంట్ సీఈవో అర్వింద్ కుమార్ ద్వివేది, జాయింట్ సీఈవో ఆశిక్ హుస్సేన్, నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లిఖార్జున్ ప్రజలకు సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కంటోన్మెంట్ భూముల పరిహారం కింద ఇప్పటికే రూ. 303 కోట్లు జమ కాగా, ఇంకా రూ. 13 కోట్లు రావాల్సి ఉందని, ఆ నిధులతో 8 వార్డుల్లో పూర్తిగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే నిర్మించాలని కోరారు. ఆస్తి పన్నులను 100--200 శాతం వరకు పెంచడం ప్రజలపై భారమవుతుందని, కేవలం 15--20 శాతం వరకు మాత్రమే పెంచాలని బోర్డును విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ప్రాంతంలో 3--4 రోజులకు ఒకసారి మాత్రమే తాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, హెచ?ండబ్ల్యూఎస్ ఎస్బి అధికారులు స్పందించి నీటి సరఫరాను పెంచాలని కోరారు. అలాగే హెచ?ండిఏ ఆధ్వర్యంలో రామన్నకుంట (లేక్) సుందరీకరణ పనుల కోసం ఒక నెలలోపు ఎన్ ఓ సి ఇవ్వాలని రక్షణ శాఖ అధికారులను అభ్యర్థించినట్లు తెలిపారు. అంతేకాకుండా, రానున్న పక్షం రోజుల్లో రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి కంటోన్మెంట్?కు గ్రాంట్ మంజూరు కాబోతున్నట్లు శుభవార్త వెల్లడించారు.

# విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలు అలవర్చుకోవాలి: ముద్దం మల్లికార్జున్ యాదవ్

**మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదులను ప్రారంభిస్తున్న ముద్దం మల్లికార్జున్ యాదవ్**

**బోయిన్ పల్లి, జనవరి 23. (ప్రజాజ్యోతి):**విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నేత ముద్దం మల్లికార్జున్ యాదవ్ అన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతనంగా రూపొందించిన ప్రత్యేక తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ తరగతి గదుల్లో రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఆజాద్తో పాటు వివిధ శాస్త్రవేత్తల బొమ్మలతో విద్యార్థులకు ప్రేరణ కలిగే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సామాజికవేత్త సయ్యద్ ఖజా మొయినుద్దీన్ హైమద్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డిలతో కలిసి మల్లికార్జున్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూద్యతోపాటు శాస్త్రీయ, సాంకేతిక అంశాల్లో శిక్షణ అందించడం ఆనందకరమని, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను విద్యార్థులు క్రమబద్ధంగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో 5 నుంచి 8 తరగతుల అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయులు కల్పన (వైస్ ప్రిన్సిపల్), కృష్ణ (ఆర్ట్ టీచర్), సామ్యూల్, ధనలక్ష్మి చందు యాదవ్, బుర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## నేతాజీకి ఘన నివాళులు -- న్యూ బోయిన్‌పల్లిలో పుష్పాంజలి, అన్నదానం






**బోయన్‌పల్లి, జనవరి 23. (ప్రజా జ్యోతి)** :స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు మహా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీ జయంతి సందర్భంగా న్యూ బోయన్?పల్లి, వార్డ్--1, నేతాజీ నగర్?లోని శివ పార్వతి అపార్ట్?మెంట్ సమీపంలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీ విగ్రహానికి జిఎంఆర్, నేతాజీ యూత్ వెల్ఫేర్ సొసైటీతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ముఖ్యంగా యువత ఆయన దేశభక్తి, ధైర్యం, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీ జయంతిని పురస్కరించుకొని, త్వరలోనే ఆ ప్రాంతంలో పూర్తి స్థాయి నిలువ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేతాజీ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి, స్థానికులు మరియు అవసరమైన వారికి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో విశేష స్పందనను పొందింది. ఈ కార్యక్రమంలోనర్సింహ రావు, హసీన్ ఖాన్ మైనారిటీ ప్రెసిడెంట్, నాగరాజ్, రమేష్, సుధర్శన్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, నాగరాజ్ గుప్తా, కృష్ణ, నర్సింహ రెడ్డి, శ్రీహరి, సందీప్, శ్రీరాములు గౌడ్, సబిత, భాగ్యమ్మ, సంతోష్ తదితరులు పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు

**- తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్**



**మహేశ్వరం, జనవరి 23,(ప్రజా జ్యోతి)** శంషాబాద్ జోన్ రావిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొలువైన సరస్వతి దేవిని దర్శించుకున్న తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఆలయంలో శ్రీనివాస్ శర్మ చే సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు లింగం ఆంజనేయులు ముదిరాజు, సరస్వతి ఫౌండేషన్ సభ్యులు భాస్కర్ రాజు, ఎరుకల మోహన్ గౌడ్, వసంత పంచమి సందర్భంగా పాఠశాలల్లోని అక్షరాభ్యాసం కోసం వచ్చిన తల్లిదండ్రులు చిన్నారులతో పాఠశాల మైదానం అంతా పండగ వాతావరణం నెలకుంది.

## బట్టల షాపును ప్రారంభించిన మాజీ కౌన్సిలర్



**మేడ్చల్, జనవరి 23 (ప్రజాజ్యోతి):** కష్టమర్లను నమ్మకాని నిల బెట్టు కుంటూ నాణ్యమైన బట్టలు అమ్మాలను మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ సూచించారు. జీ◌ెఎ◌ాచ ంసి పరిధిలో కిష్టా పూర్ పూడూర్ పరిధిల ◌ోని కిష్టాపూర్ లో బట్టలు, షూ షాపును మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ప్రారంభించారు. కష్టమర్లను నమ్మకాని నిలబెట్టుకుంటూ నాణ్యమైన బట్టలు అమ్మాలను అమ్మాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ ంత్రి కుమార్ కురుమ, , దగ్గు పవన్ ముదిరాజ్, బండ మీది మహేష్ ముదిరాజ్తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో సాయుధ దళం స్థాపించి బ్రిటిష్ సైనికులను తరిమికొట్టిన ధైర్యశాలి సుభాష్ చంద్రబోస్

**- భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు చంద్రబోస్**

**- శేర్లింగంపల్లి నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు**



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి)** : భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అని శేర్లింగంపల్లి నియోజకవర్గం టిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ లోని సుభాష్ చంద్ర బోస్ నగర్ వద్ద ఉన్న సుభాష్ చంద్ర బోస్ విగ్రనికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రంలో బిఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి, సంతోష్ రావు, రాములు గౌడ్, నాగభూషణం, రమేష్ రావు, శంకర్ గౌడ్, జగదీష్, ఖాజా, చంద్ర శేఖర్, వెంకటేష్, రాజు, అక్బర్, శ్రీనివాస్, ఆదర్శ్, రాముడు, బాబులల్, భాకర్, నవీన్, రామస్వామి, వెంకటయ్య, గణపతి, డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా కేటీఆర్ పై కక్షపూరిత ధోరణిని ప్రదర్శిస్తుంది

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** బిఆరస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ నీ ఫోన్ టాపింగ్ అక్రమ కేసులో విచారణ నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, పగుడాల శిరీష బాబురావు, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తెలంగాణ భవన్ కు వెళ్లి ఆయనకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఫోన్ టాపింగ్ అక్రమ కేసు విచారణ సందర్భంగా ఏదో విధంగా ప్రజలను డైవర్ట్ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని, అభివృద్ధి మీద దృష్టి పెట్టకుండా ప్రజల దృష్టి మరలచేందుకు ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరిత ధోరణి ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, దీనంతటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# ఢిల్లీ స్థాయిలో కంటోన్మెంట్ విలీనం కోసం ప్రయత్నిస్తా: మధు యాష్కీ గౌడ్

**-రిలే నిరహార దీక్ష శిబిరంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి సంఘీభావం ప్రకటిస్తున్న మధు యాష్కీ గౌడ్**





**బోయిన్ పల్లి, జనవరి 23. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్ న్యాయమైనదని, ఈ అంశంపై ఢిల్లీ స్థాయిలో నా వంతు పూర్తి ప్రయత్నం చేస్తానని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, ఏఐసీసీ నాయకులు మధు యాష్కీ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్?లో విలీనం చేయాలనే డిమాండ్?తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్షకు నాల్గవ రోజు శుక్రవారం మధు యాష్కీ గౌడ్ దీక్షా శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కంటోన్మెంట్ బోర్డు విలీనం కంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్ అని, ఈ దీక్షకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కంటోన్మెంట్ ప్రజల డిమాండ్?ను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి రాహుల్ గాంధీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కంటోన్మెంట్ ఎంపీలను కలుస్తామని, పార్టీలకతీతంగా అన్ని ప్రాంతాల కంటోన్మెంట్ ఎంపీలతో కలిసి రక్షణ శాఖ మంత్రిని కలిసి ప్రతినిధి పత్రం అందజేస్తామని స్పష్టం చేశారు. నామినేటెడ్ వ్యవస్థను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తే కంటోన్మెంట్ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతాయని అన్నారు. ఈ రిలే నిరహార దీక్షకు మధు యాష్కీ గౌడ్?తో పాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రటరీ బొల్లు కిషన్, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్, అన్న నగర్ ఆటో యూనియన్ నాయకులు, రసూల్?పుర కస్తూర్బా స్కూల్ ఉపాధ్యాయులు, వికాస్ మంచ్, తాడు బందు ముస్లిం గ్రేవ్?యార్డ్ కమిటీ సభ్యులు, అలాగే నియోజకవర్గంలోని పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# దీక్షలో ఉండి కూడా బోర్డు మీటింగ్‌కు హాజరు -

**-ప్రజాస్వామ్యానికి గౌరవం: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, జనవరి 23. (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యాన్ని, పార్లమెంటరీ వ్యవస్థను గౌరవిస్తూ రిలే నిరహార దీక్షలో కొనసాగుతూనే కంటోన్మెంట్ బోర్డు సమావేశానికి హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేకత చాటుకున్నారు. శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగిన బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్ష అయిన కంటోన్మెంట్ బోర్డు విలీన అంశాన్ని బోర్డు మీటింగ్?లో అధికారులతో చర్చించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ రామన్నకుంట చెరువు అభివృద్ధికి ఇంకా ఎన్ ఓ సి రాలేదని, వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. జూబ్లీ బస్టాండ్ పరిసరాల్లో ఇటీవల కూల్చివేసిన దుకాణాలను మళ్లీ పునర్నిర్మించి, గతంలో అక్కడ వ్యాపారం చేసిన వారికే లాభదాయకంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే బేగంపేట--రసూల్?పుర ట్రాఫిక్ సమస్య, ప్రాపర్టీ టాక్స్ పెంపుతో ప్రజలపై పడుతున్న భారం, టి పి టి మరియు సర్వీస్ ఛార్జీల లెక్కలు నిర్ణయించి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాల్సిన అవసరం, కాంట్రాక్టు ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యం వంటి అంశాలను ప్రస్తావించారు. చిల్లర అంశాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా అందరూ కంటోన్మెంట్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, కంటోన్మెంట్ ప్రాంత సమస్యలకు శాశ్వత పరిష్కారం బోర్డు విలీనమేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో అర్వింద్ కుమార్ ద్వివేది, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి మహిళా మేయర్ కుదుముని దేవి

**-కుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకున్న మహోన్నతమైన వ్యక్తిత్వం రాణి కుదుముని దేవి**

**- అన్ని వర్గాల వారికి అతి తక్కువ ధరలో వైద్యాన్ని అందించింది**

**- రాందేవ్ రావు హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్**



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** 1960 దశబ్దం లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి మొదటి మహిళ మేయర్, విద్యావేత్త, సంఘ సంస్కర్త, నిస్వార్ధ రాజకీయవేత్త, బహుముఖ ప్రజ్ఞశాలి, అట్టడిగిన వర్గాలకి, కుష్టు వ్యాధిగ్రస్తుల అశా దీపం, వారిని అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించిన అపర ధన్వంత్రి, సమాజం లో వెలివేయబడిన కుష్టు వ్యాధిగ్రాస్తులకు శివనంద రెహబిలిటేషన్ హోమ్ స్థాపించిన, సమాజశీ లోని అన్నివర్గాలవారికి అతి తక్కువ ధరలలో వైద్యాన్ని అందిస్తున్న రాందేవ్ రావు హాస్పిటల్ వ్యవస్థాపకురాలు, వడ్డేపల్లి సంస్థానానికి చెందిన ఆడపడుచు, వనపర్తి సంస్థానానికి చెందిన కోడలు రాణి కుముదిని దేవి జన్మదినన్ని పురస్కరించుకొని శివనంద రెహబిలిటేషన్ హోమ్, రాందేవ్రావు హాస్పిటల్ కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా రాందేవ్రావు హాస్పిటల్ లో రాణి కుముదిని దేవి చిత్ర పటానికి రాందేవ్ రావు హాస్పిటల్ ఎండి డాక్టర్ కమలాకర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్స్, నర్సెస్, అడ్మినిస్ట్రేషన్, ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కుముదిని దేవి చేసిన కార్యక్రమాలు కొనియాడారు. శివనంద రెహబిలిటేషన్ హోమ్ లో కుముదిని దేవి విగ్రహానికి రంతిదేవ్ రావు, మీరా రావు, విక్రందేవ్ రావు, జ్యోతి రావు, విజయలక్ష్మి, పృథ్వీ రెడ్డి, భారతి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అపర్ణ రావు, ప్రశాంత్ రెడ్డి, శివానంద రిహబిలిటేషన్ హోమ్ సీఈఓ డాక్టర్ అనంత్ రెడ్డి, పూల మాలతో విగ్రహాన్ని అలంకరించారు. జస్టిస్ జగన్నాద్ రెడ్డి సతీమణి పరిమళ జగన్మోహన్ రెడ్డి పేరు మీద ఉచిత శివనంద ఫిజియో రిహబ్ సెంటర్ ప్రదీప్ చౌదరి ప్రారంభించారు. పరిమళ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాన్ని జయరాం పింగళి, ఊర్మిళ పింగళి, గౌతమ్ పింగళి, సురేఖ పింగళి, విద్యాసాగర్ రావు, దీపిక ఆవిష్కరించారు. అనంతరం రాణి కుముడిని దేవి స్కూల్ అండ్ కాలేజీ అఫ్ నర్సింగ్ లో కొత్తగా ప్రవేశించిన బీఎస్సీ, జి ఎన్ ఎం విద్యార్థిని విద్యార్థులకు లాంప్ లైటింగ్ సెరేమోనీ ప్రారంభించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞ ను మేరీ డేవిడ్, కాలేజీ ప్రిన్సిపాల్ అర్చన విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు హాస్పిటల్ సీఈవో యోబు, ఇతర హాస్పిటల్, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ దేరంగుల శంకర్**

**- ప్రతి ఒక్కరూ భీమా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి**

**- బ్యాంక్ మేనేజర్ మాన్య నాయక్**

**- నామినికి పీఎం ఎస్బివై చెక్కు అందజేత**

**యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):** ప్రమాదంలో పాలసీదారుడు మరణించగా నామినీకి మంజూరైన చెక్కు అందజేశారు. మల్కీజుగూడకు చెందిన మలిగ ఎట్టయ్య ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా యాచారం ఎస్బిఐ బ్యాంకులో పాలసీదారుగా చేరి రూ. 20 ప్రీమియం చెల్లిస్తున్నాడు. ఈ క్రమంలో ఎట్టయ్య గత ఏడాది ప్రమాదంలో మృతి చెందాడు. ఎట్టయ్య మృతితో తన కుమారుడైన నామిని మహేష్ కు పీఎం ఎస్బివై ద్వారా రూ. 2 లక్షల బీమా చెక్కు మంజూరయ్యింది. చెక్కును గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ దేరంగుల శంకర్, బ్యాంకు మేనేజర్ మాన్య నాయక్ నామిని మహేష్ కు అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. కేంద్ర బీమా పథకాలు నిరుపేద కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బీమా పథకాలను సద్వినియోగం




చేసుకోవాలని చెప్పారు. మేనేజర్ మాట్లాడుతూ.. ప్రధానంగా పేద, తక్కువ ఆదాయ వర్గాల వారికి సామాజిక భద్రత అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ పథకం ద్వారా తక్కువ ఖర్చుతో ప్రమాద బీమాను పొందవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ బీమా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# శ్రీమతి వెలగపూడి విమలావతి మెమోరియల్

## శ్రీ సరస్వతి శిశు మందిర్--షాబాద్ వసంత పంచమి కార్యక్రమము



**షాబాద్ జనవరి 23 (ప్రజాజ్యోతి )**విద్యార్థి దేవత అయిన సరస్వతి మాత జన్మించిన రోజు. ఈరోజు 23--01--2026 శ్రీ సరస్వతీ శిశు మందిర్ శుక్రవారం మాఘశుద్ధ పంచమిని వసంత పంచమిగా వ్యవహరిస్తాము. ఈరంగారి రమేష్ పాఠశాల కార్యదర్శి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పంతులు విశిష్ట యజ్ఞం వేదమంత్రాలతో ప్రారంభించి పూర్ణాహుతితో ముగించారు. విశిష్ట వ్యక్తిగా 108 శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి శ్రీ కోటిలింగేశ్వర బిల్వ మఠం తంగడపల్లి స్వామి మాట్లాడుతూ... ఈరోజు విశిష్టతను గురించి తెలుపుతూ గురువులకు విశిష్టమైన స్థానం వేదాల్లో కల్పించారు. గురువు విశిష్టతను తెలుపుతూ తల్లితండ్రుల గురించి,దేశభక్తి గురించి, సాంప్రదాయ,క్రమశిక్షణ గురించి ఇవన్నీ మన పిల్లలకు రావాలనుకుంటే మీ పిల్లలను శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చేర్పించాలని మాతలకు ఆశీస్సులు,సలహాలు అందించారు. మన ప్రధానాచార్యులైన కారంపూరి వీరయ్య మాట్లాడుతూ... చిన్నారుల్లో గ్రహణశక్తి,మేధాశక్తి,జ్ఞాపకశక్తి కలిగి మంచి విద్యావంతులు అవుతారు అందుకని ఈరోజు అక్షరాభ్యాసం ప్రారంభించారు. వసంత పంచమి కార్యక్రమం శ్రీ సరస్వతీ శిశు మందిరాలన్నింటిలో ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ మధ్య ప్రతి పాఠశాల వారు కూడా వరలక్ష్మీ వ్రతాన్ని మరియు వసంత పంచమి కార్యక్రమాన్ని మన శిశు మందిరాలను ఆదర్శంగా తీసుకొని వాళ్లు వాళ్ల పాఠశాలల్లో జరుపుకుంటున్నారు అని తెలుపుతూ విశిష్టతను తెలియజేశారు. ఈరోజు అడ్మిషన్ చేయించిన వారికి ప్రవేశ శుల్కం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ,హరిశంకర్ ,కోశాధికారి యాదవ రెడ్డి,గోపాల్ రెడ్డి ,ఈరంగారి రమేష్ , పాఠశాల పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులైన శివరాజ్ ,ప్రధానాచార్యులు కారంపూరి వీరయ్య పాల్గొన్నారు. ఈరోజు అక్షరాభ్యాసం చేయించిన చిన్నారుల సంఖ్య 35 అందులో కొంతమంది చిన్నారులను అడ్మిషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోషకులు 80 మంది,ఇతరులు 41 మొత్తం 154 మంది పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**- చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి**

**- విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ**

**చేవెళ్ల, జనవరి 23(ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు సమత వెంకట్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలోని న్యాలట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల(ఎం.పి.యు.పి.ఎస్) విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలనే ఉద్దేశంతో చిట్టెంపల్లి వెంకటేష్ ప్రత్యేక చొరవతో చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమంత వెంకట్ రెడ్డిల ఆర్థిక సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం సహకరించిన దాతలకు, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిట్టెంపల్లి వెంకటేష్ కు పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి హసీనా బేగం, ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, హరిశంకర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు శ్రీమతి సదృష్య, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ శ్రీమతి లక్ష్మి సత్యనారాయణ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు..



# స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్ చేసిన త్యాగం మరువలేనిది

**సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోగల కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 1లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమమునకు ఛత్రపతి ధర్మ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షులు కర్ర వేణు గోపాల్ ఆహ్వానం మేరకు కూకట్?పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూనేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తి, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగం, నాయకత్వం భారతదేశానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ జై శ్రీ, మూసాపేట కార్పొరేటర్ మహేంధర్, జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్ , పోలేబోయిన శ్రీనివాస్, గోపి, అనిత గాలి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి రంగరాదాముని చెరువు వద్ద రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**వాహనదారులకు పలు సూచనలు చేసిన సైబరాబాద్ సీపీ రమేష్ రెడ్డి**



**కూకట్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రంగధాముని చెరువు వద్ద కూకట్ పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ కెవి సుబ్బారావు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలు, భద్రత గురించి క్లుప్తంగా తెలియజేశారు. కాలం విలువైనది ప్రాణం బహు విలువైనది వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ముఖ్యంగా హెల్మెట్లు, సీట్ బెల్టులు, రాంగ్ రూట్లో వెళ్లకుండా వేగాన్ని నిరోధించి నెమ్మదిగా వెళ్లండి ప్రాణాలు రక్షించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్, దీక్షిత పాల్గొన్నారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కమిషనర్ రమేష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, జి ప్రసాద్, రమేష్, కెవి రావు, సాయి, సతీష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 5000 ఆర్థిక సహాయం చేసిన కే చందుయాదవ్ సిపిఐ నాయకులు



**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజ కవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నీ టెలికం నగర్ సిపిఐ శాఖ పార్టీ కార్యదర్శి సి చంద్రమ్మ భర్త రామస్వామి ఉస్మానియా హాస్పిటల్ లో అకాల మరణం చెందడం జరిగింది. వారిని సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే చందు యాదవ్ ఏఐటీయూసీ శేరిలింగంపల్లి అధ్యక్షులు తుపాకుల రాములు సహాయ కార్యదర్శి జెట్టి శ్రీనివాస్గారు మండల కార్యవర్గ సభ్యులు నారాయణ కొండలు కలిసి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

# పులిమామిడి ఏకశిల యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- నూతన అధ్యక్షుడు గా వీరబ్రహ్మం ప్రధాన కార్యదర్శి మోహన్**

**- ఏకశిల యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తాం**



**మహేశ్వరం, జనవరి 23,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంపులిమామిడి గ్రామంలో ఏకశిల యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఏకశిల యువజన సంఘం అధ్యక్షుడు జి వీరబ్రహ్మం,ఉప అధ్యక్షులు గంగాధర్,బి రమేష్, ప్రధాన కార్యదర్శి బి మోహన్ జి తరుణ్,సంయుక్తా కార్యదర్శి బి శివ, పి రవి కోశాధికారి ఎం విక్కీ రెడ్డి,సోషల్ మీడియా జె పవన్ జి వినయ్,స్పోర్ట్స్ కన్వీనర్ జె నాగేశ్,బి నాగేశ్,కల్చరల్ ఈవెంట్ కో ఆర్డినేటర్ ఈ వినయ్ మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గా వీరబ్రహ్మం ప్రధాన కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సంగం అభివృద్ధి కోసం సంఘం సంక్షేమం కోసం అందరితో కలిసి పని చేస్తామని అందరి సహకారాలతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిల యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మాణం

**---అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత**

**అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలో సీసీ రోడ్డు పనులకు ప్రారంభించిన చేసిన కార్పొరేటర్ సంగీత**



రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి) నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్?లోని ఇంద్రారెడ్డి ప్లే గ్రౌండ్, పాండురంగ నగర్, రతన్ నగర్, హైదర్ గూడలో చేపడుతున్న నూతన సిసి రోడ్డు పనులను శుక్రవారం అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తమకు పూర్తి సహకారం అందించారని అన్నారు. చాలా బస్తీలలో కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్టు, పార్కుల అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమురయ్య, పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్,నాయకులు దీపక్, విజయ్, ప్రవీణ్,మాద్యం మధు, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బహదూర్ గూడలో భూ తగాదాలో ఘర్షణ

**- తమ్ముడిపై అన్న, వదిన, అన్న కొడుకు కర్రలతో దాడి-**

**- తమ్ముడు గోపాల్ గౌడ్ తలకు తీవ్ర గాయాలు ఆసుపత్రి తరలింపు**

**- ఇంటిపైఉన్న సిసి కెమెరాలను గొడ్డలితో ధ్వంసం**

**- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు, ముగ్గురిపై కేసులు నమోదు**





**రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)** తన పొలంలో పొలం పనులు చేసుకుంటుండగా అతనిపై సొంత అన్న, వదిన, అన్న కొడుకు కర్రలతో దాడి చేసిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్ గూడ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు కమ్మదానం గోపాల్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్ గూడ లోని సర్వేనెంబర్ 84 లో 2 ఎకరాల 38 గుంటల పట్టా భూమి ఉందని అయితే ఇట్టి భూమి పక్కన గ్లాస్ ఫ్యాక్టరీ ఉండడం వల్ల అక్కడి నుండి వచ్చే వ్యర్థాలను పొలంలోకి రాకుండా భూమి యజమాని కమ్మదానం గోపాల్ గౌడ్ చదును చేస్తుండగా, పక్కనే ఆనుకొని తన అన్న కమ్మదానం సాయిలు గౌడ్ భూమి ఉంది. అయితే మా అన్న కమ్మదానం సాయిలు గౌడ్, అతని భార్య వరలక్ష్మి, అతని కొడుకు జగదీశ్వర్ గౌడ్ లు భూమి ఎందుకు చదును చేస్తున్నావని గొడవకు దేవుడంతో పరస్పరం వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం మా అన్న కమ్మదానం సాయిల్ గౌడ్, అతని భార్య, అతని కొడుకు విచక్షణ రైతంగా బూతులు తిడుతూ, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో తన తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి వెళ్లామని అదే అదునహగా చేసుకొని తన అన్న, వదిన, అతను కొడుకు కర్రలతో,గొడ్డలితో తన ఇంటికి ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేసి చంపుతామని ఇంట్లో ఉన్న వారిని బెదిరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా పొలంలో ఉన్న బోరు మోటార్ను కూడా ధ్వంసం చేశారన్నారు. దీనిపై శంషాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని, కేసులు కూడా నమోదయ్యాయి అన్నారు. గతంలో కూడా ఇలాగే దాడి చేసి బెదిరింపుల దిగాడని ఇప్పటికైనా కమ్మదానం సాయిలు గౌడ్, కమ్మదానం వరలక్ష్మి, కమ్మదానం జగదీశ్వర్ గౌడ్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.

# నార్సింగిలో ఘనంగా పశు సంక్రాంతి జాతర

**- వివిధ రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో వచ్చిన పాడి గేదెలు, గోవులు**

**- పాడి గేదెను 3.50 లక్షలకు కొనుగోలు చేసిన రామిరెడ్డి**

**- నార్సింగి మార్కెట్లో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం**

**-నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)** నార్సింగి మార్కెట్?కు వచ్చే రైతులు, పాల వ్యాపారులకు మార్కెట్లో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం అని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని నార్సింగిలోని వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం ఘనంగా పశు సంక్రాంత్రి జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ మాట్లాడుతూ నార్సింగి మార్కెట్ కమిటీ రైతులకు, పాల వ్యాపారులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాయకులకు ప్రతి ఒక్కరికి పశు సంక్రాంత్రి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అప్పటి నిజాం కాలం నుండి కూడా నార్సింగి మార్కెట్కు పేరు ఉందన్నారు. సంక్రాంతికి ముందు వ్యవసాయ పంటలు కోతలు చేసుకొని,సంక్రాంతి పండగ అనంతరం ప్రతి రెండవ శుక్రవారం ఈ పశు సంక్రాంత్రి జాతరను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ పశు సంక్రాంత్రి లో పాల్గొన్నందుకు దేశంలోని ఛత్తీస్ గఢ్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, చండీగఢ్, పంజాబ్ ,ఆంధ్ర ప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున పాడి గేదెలు, గోవులను,గేదెలను తీసుకువచ్చి విక్రయించడం జరుగుతుంది. ఈ మార్కెట్లో దొరికే పాడి గేదెలు, గేదెలు, గోవులను కొనేందుకు ఎంతో మంది ఇతర రాష్ట్రాల నుండి కూడా వచ్చి కొనుగోలు చేస్తూ ఉంటారన్నారు. ఈరోజు జరిగిన పశు సంక్రాంతి జాతరలో కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన డైరీ ఫార్మ్ నిర్వహించే రామిరెడ్డి అనే వ్యక్తి ఒక బుర్ర జాతి పాడి గేదెను 3 లక్షల 50 వేల కొనుగోలు చేశారు. మార్కెట్కు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ ందులు లేకుండా అన్ని వస్తువులు కల్పించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగ్ కి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ యాదవ్, డైరెక్టర్లు నరసింహ, బుద్ధులు రాజు, మామిల్ల శేఖర్ బాబు, అబ్దుల్ సాదిక్, ఏర్పుల కుమార్, మాచర్ల రాజు,దార్గుపల్లి బాలరాజు, లక్ష్మి, శ్రీకాంత్ గౌడ్, బాల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మల్లేష్ యాదవ్, దవణాకర్ గౌడ్, నాయకులు పూలపల్లి కృష్ణారెడ్డి, వెంకటేష్ యాదవ్, నరసింహ, అశోక్ యాదవ్, నవీన్ కుమార్, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# గీతా పనివారల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**శామీర్ పేట్, జనవరి 22, (ప్రజాజ్యోతి)**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోనీ కేశవరంలో నిర్మాణంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గీతా పనివారల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్?ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గీతా పనివాల సంఘం అభివృద్ధి చెందాలని, అందరూ సుఖ శాంతులతో ఉండాలని ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో గౌడ సంఘం నాయకులు ఉడుతల బలరాం గౌడ్,కొంపల్లి మల్లేష్ గౌడ్,తప్పెట్ల రాములు గౌడ్, ఉడుతల కృష్ణ గౌడ్,తప్పెట్ల నరేందర్ గౌడ్,కొంపల్లి వీరస్వామి గౌడ్, కాంగారి లక్ష్మీనారాయణ గౌడ్,ఉడుతల సంజీవ గౌడ్, భూమేష్ గౌడ్, కొంపల్లి రవి గౌడ్, కొంపల్లి శ్రీరాములు గౌడ్,తప్పెట్ల శంకరయ్య గౌడ్, కొంపల్లి యాదగిరి గౌడ్,ఉడుతల సాయిల్ గౌడ్,కిషన్ గౌడ్, సుధాకర్ గౌడ్, తదితరుల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కుట్రలపై చిర్రా రవీందర్ యాదవ్ నిరసన

- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు బీఆరస్ శ్రేణులతో కలిసి రవీందర్ యాదవ్ ఆందోళన
- సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా నినాదాలు
- సిట్ పేరుతో కేటీఆర్ ను ఇబ్బంది పెట్టేలా సీఎం రేవంత్ కుట్రలు
- కాంగ్రెస్ కుంభకోణాలపై అలుపెరగని పోరాటం చేస్తాం

కడిగిన ముత్యం వాళ్లే కేటీఆర్ బయటకి వస్తారు

శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆం స్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం



**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు బీఆర?స్ శ్రేణులతో కలిసి శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర?స్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆందోళన చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై చిర్రా రవీందర్ యాదవ్ నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై తన అనుచరులతో కలిసి బైటాయించారు. సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా చిర్రా రవీందర్ యాదవ్ నినాదాలు చేశారు. సిట్ పేరుతో కేటీఆర్ ను ఇబ్బంది పెట్టేలా సీఎం రేవంత్ కుట్రలు చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన రవీందర్ యాదవ్ తో పాటు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రేవంత్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్ కుంభకోణాలపై అలుపెరగని పోరాటం చేస్తామని వెల్లడించారు. తమ నాయకుడు కేటీఆర్ ను కేసులతో ఆపలేరన్నారు. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎదురుకుంటామన్నారు. కడిగిన ముత్యం వాళ్లే కేటీఆర్ బయటకి వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. కేటీఆర్ ను చూసి సీఎం రేవంత్ బయపడుతున్నాడని చెప్పారు. రేవంత్ కుట్రలు తెలంగాణలో సాగనివ్వమని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పాలన గాలికి వదిలేసిందన్నారు. మూర్ఖత్వంతో బిఆర?స్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెడుతున్నారని చెప్పారు. పగ , ప్రతీకారలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. అనాగరిక భాషతో బిఆర?స్ నాయకులను తిట్టడమే సరిపోతోందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశాలు లేవని, మా నాయకులు ప్రచారం చెయ్యకుండా, రాజకీయ విషపు క్రీడ రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్ల కుంభకోణం పై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఎందుకు వెయ్యడం లేదని చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. సిట్ లు కేవలం ప్రతి పక్షాల నాయకుల మీదనేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసి కేసులు పెట్టిన కేటీఆర్ కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# హైదర్ షాకోట్ డివిజన్ లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

బైరాగి కూడా గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా భవనానికి స్థలం కేటాయించాలి

---బండ్లగూడ జాగిర్ జిహెచ?ంసి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి

గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి) హైదర్ షాకోట్ డివిజన్ లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని బండ్లగూడ జాగిర్ జిహెచ?ంసి సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి కోరారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేట్ హైదరాబాద్ పరిధిలోని హైదర్ షాకోట్ డివిజన్ 123 పరిధిలోని పిరంచెరువు హైదర్ షాకోట్, గంధం గూడ, బైరాగిగూడ గ్రామాలలో నివసిస్తున్న ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని, వాటితో పాటు బైరాగి గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో ప్రజా భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ గండిపేట్ మండల్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి బండ్లగూడ జాగిర్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు దప్పు నవీన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్, సీనియర్ నాయకుడు భోగాల శ్రీనివాస్ లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గంధం గూడ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన (జె ఎన్ యు ఆర్ ఆర్ ఎం) ఇండ్లను పునః నిర్మించడానికి కార్యాచరణ చేస్తున్నామని వెల్లడించారు. నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అందజేసిన ఇందిరమ్మ ఇండ్లు నేడు శిథిలావస్థకు చేరాయి. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర?స్ పార్టీ ఆ ఇండ్లకు మరమ్మత్తులు చేయకపోవడం వలన నేడు అవి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ప్రాంతంలోనే అందులో నివసిస్తున్న వారికి ఆ స్థలంలోనే ఇందిరమ్మ ఇళ్ళను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో నిర్మించి ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు.

# నగర్ కుంటలో గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి

**షాబాద్ జనవరి 23 (ప్రజాజ్యోతి)**షాబాద్ మండల కేంద్రంలోని నగరకుంట గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓ బి సి మోర్చా మండల్ కార్యదర్శి పి. రాకేష్ ఆధ్వర్యంలో ఈరోజు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నగర్ కుంట గ్రామ ప్రజలు సుభాష్ చెంద్రబోస్ చిత్రపటానికి పూలమామలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పి. రాకేష్, తాళ్లపల్లి గణేష్ లు మాట్లాడుతూ... భారతమాతను ఆంగ్లేయుల చేర నుండి విడిపించేందుకు జీవితాంతం పోరాడిన మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అని చెప్పుకొచ్చారు. ఏ క్రయక్రమంలో నాయకులు పి శ్రీశైలం. సిపిఐ మండల కార్యదర్శి పి శ్రీశైలం . రాజేష్. ప్రణీత్. మల్లీ వెంకటయ్య. రుక్కయ్య. పి సతీష్. శివ. వంశీ. ఉదయ్. బి నవీన్. సాయి తేజ. మల్లికార్జున్. ఏ నవీన్. గోవర్ధన్ మరియు గ్రామస్తులు తదితరులు .



# ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలి

- ఇంకుడు గుంత లేకుంటే ఇంటి నెంబర్ ఇవ్వబడదు
- శంషాబాద్ జిహెచంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు
- శంషాబాద్ జిహెచంసి సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు




రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి) ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని శంషాబాద్ జిహెచ?ంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జిహెచ ంసి సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో డ్రైనేజీ పెంపొందించేందుకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు శుక్రవారం జిహెచ ంసి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూశంషాబాద్ నగర పరిధిలో భూగర్భ జలాల స్థాయిని పెంపొందించుటకు, వర్షపు నీటిని సక్రమంగా సేకరించుటకు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వర్షపు నీరు నిలువ ఉందేందుకు ప్రతి ఇంటి నిర్మాణం వద్ద ఇంకుడు గుంత నిర్మాణం అత్యంత అవసరంగా తెలియజేశారు. అందువల్ల ప్రతి గృహ యజమాని, అపార్ట్మెంట్ అసోసియేషన్లు, వాణిజ్య సంస్థల యజమానులు / బాధ్యులు తమ ప్రాంగణాలలో తక్షణమే ఇంకుడు గుంత నిర్మాణాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. ఇంటి నిర్మాణం వద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేయని గృహాలకు ఇంటి నంబర్ మంజూరు చేయబడదని తెలియజేశారు. జల సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా నిల్వ చేసి, భవిష్యత్ తరాలకు నీటి లభ్యతను నిర్ధారించుటకు ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ జిహెచ ంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత అందరి బాధ్యత: సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సాయిమనోహర్




**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):**వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ × సాయిమనోహార్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని లిఆరైవ్ ఆలైవ్?లో భాగంగా అవుట్?రీచ్ కార్యక్రమాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్?టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని.. వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుం బాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్‌రావు,ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డితోపాటు వివిధ పోలీస్ ట్రాఫిక్ స్టేషన్?లకు చెందిన ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**విఐపి విరామ సమయంలో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకునే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)** తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వేడుకున్నారు. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యేకు దేవస్థానం వేద పండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండే విధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిరంతరం ఉండాలన్నారు. స్వామి వారి ఆశీస్సులతోనే ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇకపై కూడా వర్షాలు సమృద్ధిగా పడి పంటలు మంచిగా పండి రైతులు ప్రజలు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగే విధంగా స్వామివారు దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీ దారుతీ స్కూల్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని భవాని ఎంక్లేవ్ లో నూతన శ్రీ దారుతీ స్కూల్ ను తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి మరియు బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ లో చక్కని స్కూల్ ప్రారంభించడం సంతోషకరంగా ఉందని. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని. విద్యార్థులకు చిన్నతనం నుంచే క్రమశిక్షణ మరియు క్రీడలలో రాణించాలని. తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు రాజు, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు చందు మరియు ం

## రషీద్ జానీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి



**షాబాద్ జనవరి 23(ప్రజాజ్యోతి)** మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి రషీద్ జానీ మృతి పట్ల మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని జానీ కుటుంబ సభ్యులకు అందజేశారు. శుక్రవారం ఉదయం జానీ అనారోగ్యంతో మృతి చెందారు ఉదయం 10 గంటల సమయంలో అవినాష్ రెడ్డి స్థానిక నాయకులు ఇమ్రాన్ వెంకట్ యాదవ్ శ్రీనివాస చారి రాజేందర్ గౌడ్, రామచందర్ సత్యం తదితరులతో కలిసి జానీ మృతదేవపై పూలగు చాలించి నివాళులర్పించారు ఆయన కుటుంబ సభ్యులందరికీ ధైర్యం నూరు పోశారు జానీ వృద్ధాప్యంలోనూ ప్రతి స్వాతంత్ర దినోత్సవం రోజు గణతంత్ర దినోత్సవం రోజు చిన్నపిల్లల కంటే ఎక్కువ ఉత్సాహంతో జండా వందన కార్యక్రమంలో

# జోయాలుక్కాస్ బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

**- జనవరి 23 నుండి ఫిబ్రవరి 8 వరకు కొండాపూర్ లో నిర్వహిస్తారు**



**శేరిలింగంపల్లి,జనవరి 23 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, జనవరి 23, 2026 నుండి ఫార్చ్యూన్ సైబర్, మియాపూర్ రోడ్,కొండాపూర్ షోరూమ్?లో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో తెలంగాణను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ నగల తయారీలో నైపుణ్యం, సొగసు మరియు ఆవిష్కరణల యొక్క మరపురాని వేడుకగా నిలుస్తుంది. పెళ్లి సెట్ల నుండి సమకాలీన డైలీ వేర్ వరకు, ఈ ప్రదర్శనలో శాశ్వత సంప్రదాయాన్ని ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇవి ప్రదర్శన సమయంలో మాత్రమే పరిమిత కాలానికి అందుబాటులో ఉంటాయి. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ... బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో అనేది వజ్రాల శాశ్వత ఆకర్షణకు,నగల రూపకల్పనలో మా పరిపూర్ణత పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. కొండాపూర్ మా హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్?లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం మరియు అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్?లను కనుగొనడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా, వినియోగదారులు ప్రదర్శన సమయంలో 1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ నగల కొనుగోలుపై ఉచిత బంగారు నాణేన్ని పొందుతారు,ఇది షాపింగ్ అనుభవానికి మరింత శోభను తెస్తుంది. 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' జోయాలుక్కాస్ కొండాపూర్ షోరూమ్?లో మాత్రమే ఫిబ్రవరి 8, 2026 వరకు జరుగుతుంది. సందర్శకులు ఇక్కడ అందమైన వజ్రాల ప్రపంచాన్ని అనుభవించవచ్చు. ప్రతి ఆభరణం లగ్జరీ, శృంగారం, కలకాలం నిలిచిపోయే అందం యొక్క కథను చెబుతుంది.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- విద్యార్థులు కష్టపడి చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలి**
**విద్యార్థులకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది**
**- తుక్కుగూడ సీనియర్ బిజెపి పార్టీ యువ నాయకుడు జాపాల సుధాకర్**



**మహేశ్వరం, జనవరి 23,(ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తుక్కుగూడ సీనియర్ బిజెపి పార్టీ యువ నాయకుడు జాపాల సుధాకర్ అన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని తుక్కుగూడ బిజెపి పార్టీ సీనియర్ యువ నాయకుడు జాపాల సుధాకర్ అన్నారు. గురువారం రిపబ్లిక్ డే సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు 15వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రతి పౌరుడు నడుం కట్టాలని ఆయన కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థులకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని సుధాకర్ తెలిపారు.

# నందివనపర్తిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

- **అక్షరాభ్యాస మహోత్సవం, సరస్వతి హోమం**
- **శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ అక్షరాభ్యాసం**
- **విద్యార్థుల వికాసానికై సంకల్ప ద్వజావిష్కరణ**
- **పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతుల ప్రధానం**



**యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని నందివనపర్తిలో చదువుల తల్లిగా విరాజిల్లుతున్న జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పవిత్ర వసంత పంచమిని పురస్కరించుకొని ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, హోమం నిర్వహించారు. అక్షరాభ్యాస మహోత్సవంలో పరిసర జిల్లాల నుంచి 450 మంది చిన్నారులు పాల్గొనగా శ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ కరకములములచే అక్షరాభ్యాసం చేయించారు. ఆయా పాఠశాలల నుంచి పాల్గొన్న 350 మంది పదవ తరగతి విద్యార్థులచే శ్రీ సరస్వతి హోమం నిర్వహించారు. శ్యామల నవరాత్రులలో పాఠశాల స్థాయిలో నిర్వహించిన రంగవల్లి పోటీల్లో, సామూహిక లలిత సహస్ర నామ కంఠస్థ పోటీల్లో విజేతలైన వారికి స్వామీజీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల వికాసం కాంక్షిస్తూ సంకల్ప భవనంపై సంకల్ప ద్వజావిష్కరణ చేశారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ సదా వెంకట్, సమన్వయ మండలి సభ్యులు రాఘవేంద్ర శర్మ, నిఖిల్, శివకుమార్ తోపాటు మాతృమండలి సభ్యులు పాల్గొన్నారు.



# శంషాబాద్ విమానాశ్రయంలో బుల్లెట్ కలకలం

**- తిరుపతి నుంచి వచ్చిన ప్రయాణికుడి వద్ద బుల్లెట్ స్వాధీనం**

**- మధ్యప్రదేశ్ కు చెందిన నాథూరామ్ గా గుర్తింపు**

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీసులు**



**రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)** ఓ ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్ లభించి కలకలం రేపిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ వివరాశ్రయంలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ సిఐ కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ కు చెందిన నాథూరామ్ అనే ప్రయాణికుడు తిరుపతిలో దైవదర్శనం చేసుకొని శంషాబాద్ మీదుగా తన స్వస్థలానికి వెళ్లడానికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నాడు. ఈ క్రమంలో శంషాబాద్ విమానాశ్రయంలో అతని లగేజీని సిఐఎస?ఫ్ అధికారులు తనిఖీ చేయగా అందులో ఒక బుల్లెట్ లభ్యమయింది. సిఐఎస?ఫ్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్టు ఔట్ పోస్టు పోలీసులకు అప్పగించారు. నాథూరామ్ కు లైసెన్స్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పొరపాటున అతడు లగేజీలో ఉన్న దుస్తుల్లో బుల్లెట్ ను తీసుకొచ్చినట్లు గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కనకయ్య పేర్కొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**మేడ్చల్, జనవరి 23(ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఆర్ మల్లికార్జున్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి  శుభాకాంక్షలు సందర్భంగా జై హింద్ నినాదంతో ప్రజల్లో స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తిని రగిలించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి యువ భారతావనికి ఆదర్శంగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకోవాలని మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి కూడా వెనుకాడని నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అంకితం చేసిన అగ్రశ్రేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ మల్లికార్జున్ స్వామి సేవా సంస్థ చైర్మన్,మాజీ యం పి టి సి సభ్యులు ఆర్ మల్లికార్జున్ స్వామి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మాజీ వార్డు మెంబర్ ధాత్రిక లక్ష్మణ్ వంజరి,యువ నాయకులు సత్యనారాయణ రాజి రెడ్డి, పెంజర్ల సాయి యాదవ్,బాలు,సునీల్,రామకృష్ణ,బద్రినాథ్ పంతులు,కవి రాజు,నాగరాజు స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు,మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభకు దోహదపడతాయి

**- చేగూర్ సర్పంచ్ మాంకాల శ్రీశైలం**

**-అటహాసంగా ప్రారంభమైన సీఎం కప్ ఆటల పోటీలు**



**నందిగామ, జనవరి 23(ప్రజాజ్యోతి):** సీఎం కప్ పోటీలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ద్రోహదపడతాయని శారీరిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చేగూర్ సర్పంచ్ మాంకాల శ్రీశైలం అన్నారు. గురువారం నందిగామ మండలంలోని చేగుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీఎం కప్ ను సర్పంచ్ మాంకాల శ్రీశైలం ప్రారంభించారు. ఈ సీఎం కప్ కబడ్డీ,కోకో,వాలీబాల్,చెస్, క్యారమ్స్ లలో దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రతిభ గల క్రీడాకారులకు మంచి భవిష్యత్? ఉంటుందన్నారు. యువత క్రీడల్లోనూ ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్,చేగుర్ ఫిజికల్ డైరెక్టర్ సిద్ధార్థ,పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ వీణ,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగదిరిగుట్టలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 55వ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దంపతులు

**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగదిరిగుట్టలోని శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన 55వ కళ్యాణ మహోత్సవం సందర్భంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఆయన ధర్మపత్ని  హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, రవీందర్, రాజు, సునీత, శ్రీనివాస్ చారి, డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, కృష్ణ గౌడ్, పిల్లి ఆంజనేయులు, మాధవి రెడ్డి, సంజీవ్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవ్ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, అరుణ్ రెడ్డి, చంద్రకళ, అనిత రెడ్డి, రజిత, గఫ్ఫార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో ఘనంగా అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**శాలువాతో సత్కరిస్తున్న ముద్దం నరసింహ యాదవ్**



**బోయిన్ పల్లి, జనవరి 23 (ప్రజా జ్యోతి):** బి ఆర్ ఎస్ పార్టీ యూత్ యంగ్ స్టార్ అరుణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్  ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, యువతలో నాయకత్వ లక్షణాలు కలిగిన అరుణ్ కుమార్ భవిష్యత్తులో పార్టీకి, ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్,రాజ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, వీరేష్, గణేష్, డీజే సాయి, చందు యాదవ్, మోహన్, ప్రదీప్, సూరజ్, సత్య నారాయణ, కార్తీక్ తదితరులు పాల్గొని అరుణ్ కుమార్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి బిజెపి నేతల ఘన నివాళులు




బీజేపీ గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందార్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి, అలుపెరగని పోరాటం చేసిన ధీశాలి, దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అయన అన్నారు, "నాకు రక్తాన్ని ఇవ్వండి, మీకు స్వతంత్రం ఇస్తాను" అన్న నేతాజీ నినాదం భారతీయులలో స్ఫూర్తిని నింపిందని కొనియాడారు. నేటి యువత నేతాజీ అడుగుజాడల్లో నడుస్తూ, దేశ భక్తిని పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో కూడిన సమాజం కోసం పాటుపడాలని అయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధానకార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, నాయకులు మండల రవీందర్ గౌడ్, జైతువాలా కిషన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికాడి  నవనీత, బీజేవైయం నాయకులు విక్రమ్, నవీన్, అభిలాష్,అరుణ్, శ్రవణ్, భాను, శ్రీను,బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులు




**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్: తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజేహెచ్143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరు కిషోర్ రెడ్డి, బాచుపల్లి మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఫోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్ బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బట్ట పాల లకృష్ణ  నాయకులు సిద్ధన్నోళ సంజీవరెడ్డి, పందుగ వెంకటేష్ ముదిరాజ్, సాదు యాదవ్ సోమ్మన్న శ్రీధర్ రెడ్డి పర్ష శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొని నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

# అక్రమ మట్టి రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## - చేవెళ్లలో ఐదు లారీలు స్వాధీనం -- కేసు నమోదు



**చేవెళ్ల, జనవరి 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలో అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న వాహనాలపై పోలీసులు దాడులు నిర్వహించి ఐదు లారీలను స్వాధీనం చేసుకున్నారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ సి. అంజనేయులు విధి నిర్వహణలో ఉన్న సమయంలో కందవాడ గ్రామ సమీపంలోని ఎంఆర్ఎఫ్ టైర్ కంపెనీ ఎదుట అక్రమ మట్టి రవాణా జరుగుతోందన్న నమ్మదగిన సమాచారం అందింది. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, బ్లూ కోల్ట్స్ సిబ్బంది మరియు ఇద్దరు మధ్యవర్తులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ పరిశీలించగా మట్టితో లోడ్ చేసిన అశోక్ లేలాండ్ లారీలు (రిజి. నెం. ఏపీ 39 టిసి 6063, టీఎస్ 12 యుడి 2835)తో పాటు ఖాళీగా ఉన్న అశోక్ లేలాండ్ టిప్పర్లు (రిజి. నెం. ఏపీ 20 టిఏ 3344, టీజీ 08 టి 2418, టీఎస్ 12 యూఈ 0466) ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్లను మట్టి రవాణాకు సంబంధించిన అనుమతి పత్రాలు చూపించమని కోరగా, ఎటువంటి పర్మిట్లు చూపలేకపోయారు. విచారణలో వడ్డే యాదయ్య (32)ఓ పలుగుట్ట, సూపర్?వైజర్, దిగ్విజయ్ సింగ్ (25) చేవెళ్ల గ్రామం డ్రైవర్, అబ్దుల్ రహ్మాన్ (42) ఆలూరు గ్రామం, ఎం. కృష్ణ (41) సీతారాంపూర్ టిప్పర్ డ్రైవర్, వి. నర్సిములు (40) నాగర్ గూడ డ్రైవర్?గా తమ వివరాలు వెల్లడించారు. అక్రమ మట్టి రవాణాకు సంబంధించి సరైన అనుమతులు లేకపోవడంతో, వాహనాలను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మరణించిన తేదీ అంటూ లేని మహానుభావుడు సుభాష్ చంద్రబోస్

**మరణించిన తేదీ అంటూ లేని**

**మహానుభావుడు సుభాష్ చంద్రబోస్.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి)** భారతదేశ స్వతంత్ర పోరాట వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని కార్యాలయం ఎదురుగా నేడు వారి చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశము నుండి బ్రిటిషర్లను పారద్రోలలంటే ప్రజలకు సైనిక శిక్షణ అవసరమని వారికోసం ఆజాద్ హింద్ ఫౌండేషన్ ని స్థాపించి వేలాది మందికి శిక్షణ నిచ్చి ప్రజలను చైతన్యపరిచిన మొట్టమొదటి నాయకుడు సుభాష్ చంద్రబోస్ , జాతీయ కాంగ్రెస్ కి అధ్యక్షుడైనప్పటికీ గాంధీజీ విధానాలతో వ్యతిరేకిస్తూ, ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచాలని దానికి ఇతర దేశాల మద్దతు కూడా తీసుకోవాలని చెప్పి దేశ స్వాతంత్రోద్యమంలో వివిధ దేశాల నుండి మద్దతు సంపాదించారని అన్నారు. ముఖ్యంగా యువకులు కేవలం చదువుకోవడమే కాకుండా దాన్ని సమాజానికిఉపయోగించాలనితద్వారా సమాజంలో శాంతి నెల కోల్పోవచ్చని ఆనాడే యువకులకు దిశా నిర్దేశం చేశారని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని తెచ్చి పెడతాలిఅని నినాదం ఇచ్చి ప్రజలను చైతన్యపరిచినటువంటి గొప్ప వ్యక్తి అందరితో నేతాజీగా పిలవబడిన మహానాయకుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. వారి స్ఫూర్తితో తర్వాతి తరాలు తమ వారసులకు సుభాష్ చంద్రబోస్ అని పేరు పెట్టడం ఒక సుభాష్ చంద్రబోస్ దక్కుతుందని, నేడు అదే స్ఫూర్తితో యువకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శిలు రాములు , హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ సిపిఐ నాయకులు దుర్గయ్య, కె వెంకటేష్, రవి, సామెల్, యాదగిరి, శ్రీనివాస్ చారి,నారాయణ మేస్త్రి, యువజన నాయకులు కీర్తి, వంశీ,సుంకిరెడ్డి, నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం భారం కాదు భద్రత

**ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన**

**రైతు వేదిక నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ**

**రోడ్డు నియమాలతోనే ప్రమాదాల నియంత్రణ**



**యాచారం, జనవరి 23 (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత నియమాలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు రోడ్డు భద్రత నియమాలపై గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతు వేదిక నుంచి బస్టాండ్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే తలకు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గానికి మూడు ప్రధానమైన హైవేలు ఉన్నాయని ఈ హైవేల్లో వాహనాలు నిత్యం ప్రమాదాలకు లోనై ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా చేసుకొని రోడ్డు భద్రత నియమాలపై పోలీసులు అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. రహదారుల్లో ఎందరో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రధానంగా కుటుంబాల్లో కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి చెందిన వారంతా రోడ్డున పడాల్సి వస్తుందని అన్నారు. రక్షణ కవచాలు హెల్మెట్, సీటు బెల్టు ధరించడంతో ప్రాణాపాయ పరిస్థితి నుంచి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు ప్రమాదాలకు కారణమవుతున్నారని మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. సురక్షితమైన ప్రయాణానికి ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని చెప్పారు. ప్రజల ప్రాణాలు కాపాడేలా పోలీసులు చేపడుతున్న మహత్తర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నియంత్రించిన వారమవుతామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కు అనిత శరణం, ఏసీపీ కేపీవి రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ నగర్ గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలి

**మెహదీపట్నం డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**



**మొయినాబాద్ జనవరి 23 (ప్రజా జ్యోతి)** శ్రీరామ్ నగర్ గ్రామానికి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని మొయినబాద్ మండల పరిధిలోని శ్రీ రామ్ నగర్ గ్రామస్తులు శుక్రవారం ఉదయం శ్రీరామ్ నగర్ సర్పంచ్ ఏర్పుల గీతా మహిపాల్, గ్రామ పెద్దలతో కలిసి మెహిదీపట్నం డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేశారు, మేనేజర్ ఆ గ్రామానికి వీలైనంత తొందరలో శ్రీరామ్ నగర్ గ్రామానికి బస్సు వసతిని కల్పిస్తామని తెలిపారు, శ్రీరామ్ నగర్ మాజీ సర్పంచ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుమలత మెయిన్ రెడ్డి, వార్డు సభ్యులు అమరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు రమేష్, చాకలి జంగయ్య, సుధాకర్ రెడ్డి, ఇంద్రపాటి శ్రీశైలం, మహేందర్ చారి, జంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, టి జి ఎస్ ఆర్ టి సి టి జే ఎం యు యూనియన్ హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రెటరీ బుల్లెట్ పాండు, తదితరులు పాల్గొన్నారు,

# స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

**- చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**- చేవెళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్లం టీ సెంటర్ ప్రారంభం**



**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):** యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ లో పి సాయిలు నూతనంగా ఏర్పాటుచేసిన బెల్లం టీ సెంటర్ ను చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. యువత స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా బలపడాలన్నారు. బెల్లం టీ తాగడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. అనంతరం నిర్వాహకులు సాయిలు తన కూతురు తేజస్విని పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి తేజస్వికి దేవర వెంకట్ రెడ్డి, ఆగి రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అత్తెలి రవీందర్ రెడ్డి, పైండ్ల ప్రశాంత్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్ హస్తకళ మేళ



**శేరిలింగ ంపల్లి, జనవరి 23 (ప్ర జా జ్యోతి ):** మాదాపూర్ శిల్పారామంలో చత్తీస్గర్ద్ హస్తశిల్ప వికాస్ బోర్డు వారు డెవలప్మెంట్ కమీషనర్ హ్యాం డీక్రాఫ్ట్స్ సౌజన్యం తో శిల్పారామం ఆవరణ లో గాంధీ శిల్ప బజార్ హస్తకళా మేళ శుక్రవారం ప్రారంభమయి ంది .చ త్తీస్గర్ద్ నుండి విచ్చేసిన హస్తకళాకారులు మెటల్ ఆర్ట్,మెటల్ జ్యూవలరీ, జ్యూట్ క్రాఫ్ట్,గోండ్ పెయింటింగ్,గోండ్ పెయింటింగ్స్ స్టోల్స్, డ్రెస్ మెటీరియల్స్, క్రాఫ్ట్, సిసెల్ క్రాఫ్ట్ , బస్తర్ ఢోక్ర క్రాఫ్ట్, బస్తర్ వుడ్ కార్వింగ్, వెదురు బొంగు తో తయారు చేసిన వస్తువులు మరి ఎన్నో ఆకర్షణీయమైన గృహ అలంకరణ వస్తువులు ఆకర్షణీయంగా ఉన్నవి. ఈరోజు కుమారి రమ్య మౌనిక వెంకట లక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. చక్కని తలికి, మూషిక వాహన, నారాయణతే, స్వాగతం, వ ంహాగణపతిమ్ ,ముద్దుగారే యశోద మొదలైన అంశాలను కళాకారులూ లేక, అధ్య,భక్తి, అనన్య, యువశ్రీ, దివంశీ, చరిష్మా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# అక్రమ ఎర్రమట్టి రవాణాకు అడ్డుకట్ట వేసేదెవరు

## ప్రభుత్వ భూములలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత




**షాబాద్ జనవరి 23 (ప్రజాజ్యోతి )** ప్రభుత్వ భూములలో నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను చేవెళ్ల జోన్ ాూ పోలీసులు గురువారం తెల్లవారుజామున పట్టుకున్నారు. పోతుగల్ గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి మరికొంత మంది వ్యక్తులు సిండికేట్ గా మారి పోతుగల్ తండా గ్రామ శివార్లలోని ప్రభుత్వ లావాని భూముల్లో నుండి జీజదీ ల సహాయంతో మట్టిని తవ్వి షాబాద్ మండల పరిసర గ్రామాలకు అమ్ముకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అర్ధరాత్రి పూట మాత్రమే కొనసాగుతుంది . ఈవ్యాపారంలో మాత్రం అసలు పెట్టుబడి లేకుండానే అంతా లాభమే అని చెప్తున్నారు. ఈ ఎర్రమట్టి దందాలో ఏ వ్యాపారమైన లాభనష్టాలు ఉంటాయేమో కాని ఎర్రమట్టి వ్యాపారం మాత్రం నష్టాలు అసలే ఉండవు అంతా లాభమే అని అంటున్నారు. ఎందుకంటే సీజను బట్టి మట్టి ధరను అమాంతం పెంచేసి వి క్రయించడంతో ఇక నష్టం ఏముంటుంది అంతా లాభమే కదాఅని అడ్డూ అదుపు లేకుండా ఎర్రమట్టి రవాణా సాగుతోంది అంటూ గ్రామాల్లో ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై మండల రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతారా లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల ఏంఅర? ఆదేశాలు అమలు చేస్తారా లేక అక్రమ రవాణాకు కొమ్ముకాస్తారా అంటూ విలదీస్తున్నారు. షాబాద్ మండలంలో ఎర్రమట్టి రవాణా అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతుంది. అక్రమ కొంతకాలంగా ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతుంది. గోదావరి పరివాహక ప్రాంతాలతోపాటు కిన్నెరసాని ప్రాంతాల్లో సమీప వాగులు నుంచి ఇసుకను రాత్రి పగులుతేడా లేకుండా తోడుస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఇసుక దంప్ ఏర్పాటు చేసుకోని రాత్రి అయ్యింది అంటే చాలు భారీ లారీల్లో జెసిబిలతో లోడ్ చేసి అక్రమ రవాణా చేస్తున్నారు. అసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రభుత్వానికి లక్షల రూపాయల్లో గండిపడుతోంది. ఎర్రమట్టి రవాణా దందా మూడు పుష్పలు ఆరు కాయలుగా అన్నచందంగా నడుస్తోంది . గత కొంతకాలంగా ఎర్రమట్టి అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగు తుంది. షాబాద్ పరివాహక ప్రాంతాలతోపాటు నాగరిగూడ, పోతుగల్ , మచన్పల్లి సీతారాంపూర్ , ప్రాంతాల్లో సమీప ప్రభుత్వ భూముల నుండి ఎర్రమట్టిని రాత్రి పగులుతేడా లేకుండా తోడుస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ప్రభుత్వానికి లక్షల రూపాయల్లో గండిపడుతోంది. బహిరంగంగా అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో వెనకడుగు వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇసుక రవాణా చేసే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ తతంగాన్ని గుర్తించిన ాూ పోలీసులు గురువారం తెల్లవారుజామున పోతుగల్ తండా శివారులో కాపుకాచి మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్ ం+ 12ు2745 ను పట్టుకోవడం జరిగింది. ఇట్టి టిప్పర్ ను నడుపుతున్న శ్రీనివాస్ =/శీ పోతుగల్ అనే వ్యక్తితో పాటు మట్టి లోడ్ గల టిప్పర్ ను షాబాద్ పోలీసులకు అప్పగించారు. టిప్పర్ యజమాని

# ముస్సిపల్ లో బిజెపి గెలుపు కొరకు కృషి చేయండి

- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- బీజేపీ కార్యకర్త ఇంట్లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి భోజనం
- చేవెళ్ల 15వ వార్డులో ఆత్మీయ కార్యక్రమం



చేవెళ్ల **జనవరి 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల ౧లుపు కొరకు నాయకులు కార్యకర్తలు కృషిచేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో 15వ వార్డు బిజెపి అభ్యర్థి పలుగుట్ట బాలు యాదవ్ నివాసంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం తో కలిసి భోజనం చేశారు. చేవెళ్ల మున్సిపల్ 18 వార్డులను బిజెపి అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అతెల్లి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీకాంత్?, వెంకట్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శర్వ లింగం కరుణాకర్, పత్తి సత్యనారాయణ, అభిషేకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాగా వెంకటేష్, జయసింహ, నల్ల నవీన్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం...

### స్వచ్ఛ తెలంగాణ దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ౧143 రాష్ట్ర అధ్యక్షులు తొలి మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ



**కుత్బుల్లాపూర్ జనవరి 23(ప్రజా జ్యోతి )** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ సమాజ అభివృద్ధికి మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు తొలి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. శుక్రవారం సూరారం తులీప్ గ్రాండ్ హోటల్ లో అల్లం నారాయణతో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మరియు రాష్ట్ర కోశాధికారీ అస్కాని మారుతీ సాగర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ తెలంగాణ 2026 నూతన దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేస్తూ జర్నలిస్టులు ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని అన్నారు. వాస్తవాలను నిర్భయంగా వెలికి తీసి నిస్వార్ధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో స్వచ్ఛ తెలంగాణ జర్నలిస్టులు ముందుంటారని ఆయన తెలిపారు. స్వచ్ఛ తెలంగాణ దినపత్రికలో పనిచేస్తున్నటువంటి రిపోర్టర్లకు మరియు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ హాజరే,రమణ' యోగానంద్,అవ్వారి భాస్కర్, విష్ణు వర్ధన్ రెడ్డి, స్వచ్ఛ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ జుట్టు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా గొర్రెల మృతి

- అతివేగంగా గొర్రెల పైకి దూసుకువెళ్లిన టిప్పర్
- ప్రమాదంలో మృతి చెందిన 30 గొర్రెలు
- ప్రమాదం నుండి బయటపడిన గొర్రెల కాపరి
- టిప్పర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలింపు




**మహేశ్వరం, జనవరి 23,(ప్రజా జ్యోతి)** టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా గొర్రెల మృతి చెందడం జరిగింది. మహేశ్వరం గ్రామానికి చెందిన వంగురి బాలరాజ్ యాదవ్ అనే రైతు ప్రతిరోజు నిత్యం గొర్రెల కాపరిగా పనిచేస్తే కుటుంబాన్ని పోషిస్తాడు ప్రతిరోజు లాగానే గొర్రెలు మేపడానికి వెళ్లి సాయంత్రం బంజరుగడ్డ తండ పరిధిలో ఉన్నటువంటి తన దొడ్డి దగ్గర గొర్రెలను ఉంటాయి సుమారు 200 గొర్రెల వరకు బాలరాజు యాదవ్ దగ్గర ఉంటాయి రోజు మాదిరిగా శుక్రవారం తాను గొర్రెలును మేపడానికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో రోడ్డుపై వెళ్తున్న సమయంలో పులిమామిడి నుండి రోడ్డుపై వస్తున్న గుర్తు తెలియని టిప్పర్ అతివేగంగా వచ్చి వెనకాల నుండి గొర్రెల పైకి దూసుకు వెళ్లడంతో 40 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి సుమారు వీటి విలువ మూడు నుంచి నాలుగు లక్షల వరకు విలువచేసే గొర్రెలు అక్కడికక్కడే చనిపోవడంతో రైతు కన్నీటిపర్వతమయ్యాడు అదృష్టశాత్తు బాలురాజు యాదవ్ అని గొర్రెల కాపరి ప్రమాదాన్ని గమనించి టిప్పర్ ప్రమాదం నుండి తప్పుకున్నాడు సంఘటన స్థలానికి చేరుకున్న మహేశ్వరం పోలీసులు సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రాఘవేందర్ కానిస్టేబుల్స్ అక్కడికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి గొర్రెలు మరణించిన వాటిని గమనించి చనిపోయిన గొర్రెలను పక్కకు తీపించి రోడ్డు క్లియర్ చేసి బాల్రాజు యాదవ్ అనే రైతుకు టిప్పర్ ఓనర్ తో మాట్లాడి నష్టపరిహారం వచ్చేలా చూస్తానని తెలియజేశారు. అలాగే టిప్పర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.



# సొంత నిధులతో విశ్వకర్మ కాలనీలో సీసీ రోడ్లు

- బండారి శైలజ ఆగి రెడ్డి దేవర వెంకట్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు విశ్వకర్మ కాలనిలో పెండింగ్?లో ఉన్న అన్ని సీసీ రోడ్లను ప్రజల కోరిక మేరకు బండారి శైలజ అగిరెడ్డి, దేవర సమతా వెంకట్ రెడ్డి సొంత నిధులతో వేయిస్తున్నారు. కాలనీ మొత్తం సీసీ రోడ్లు వేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, ఆనంద్ చారి, గంగి యాదయ్య, గుత్తి

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**దోమ జనవరి 23 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు జే మహేందర్ రెడ్డి కి 7000,దార అంజిలయ్య కు 23,500 మరియు వేపూరి వెంకటయ్య కు 60,000 రూపాయల చెక్కులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల్ యంగ్ లీడర్ పి.రామచంద్రారెడ్డి,కొత్త కాపు జగన్నాథ్ రెడ్డి,జె గోపాల్ రెడ్డి,పి రవీందర్ రెడ్డి,జే శేఖర్ రెడ్డి వార్డు మెంబర్ పుట్టి శ్వేత రాములు,అనిత కృష్ణయ్య,మాల అంజిలయ్య, శ్రీను,దస్తయ్య,అంజిలయ్య,దస్తయ్య,రామయ్య, వేపూరు అంజలయ్య,పోతిరెడ్డిపల్లి కృష్ణయ్య కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేతాజీ ఆశయాలే యువతకు దిక్సూచి

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్**

**- ఏబీవీపీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు**



**చేవెళ్ల జనవరి 23 (ప్రజా జ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణంలో బీసీ హాస్టల్లో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్, హాస్టల్ వార్డెన్ రవి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సాధనలో నేతాజీ చేసిన సేవలు అమూల్యమైనవని, యువత ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించడమే ఏబీవీపీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, అనిల్, ప్రశాంత్, శివ, వివేకానంద, జైపాల్, ఆకాష్, రాజేష్ పాల్గొన్నారు.

## ఆర్ టిఐ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి: రాపోలు లింగస్వామి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 23 (ప్రజాజ్యోతి)** సమాచార హక్కు చట్టం--2005ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని ఆర్?టిఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు లింగస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ ఆర్ టిఐ చట్టం అమలు రోజురోజుకు బల హీనపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆర్?టిఐ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్వయంచాలక సమాచారం వెల్లడి (సెక్షన్ 4(1)(ఎ)) తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. అలాగే అన్ని శాఖలో ను పూర్తి స్థాయిలో నియమించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, దరఖాస్తు వచ్చిన 30 రోజుల్లో సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీస ుకోవాలని అన్నారు. గ్రామస్థాయి వరకు ప్రజలకు ఆర్?టిఐపై అవగాహన కల్పి ంచేం దుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని, చట్ట అమ లును పర్యవేక్షించేందుకు ఆర్?టిఐ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకే కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్పు

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**రాజేంద్రనగర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎయిర్పోర్ట్ కాలనీకి తరలింపు**

**ఎయిర్పోర్ట్ కాలనీలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ జిహెచ ంఎ జోనల్ కమిషనర్ చంద్రకళ.**





**రాజేంద్రనగర్, జనవరి 23 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకే కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్పు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుండి ప్రభుత్వ సొంత భవనాల్లోకి తరలించే ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలోని కమ్యూనిటీ హాల్?లో ఏర్పాటు చేశారు. ఈ నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని శుక్రవారం శంషాబాద్ జిహెచ?ంసి జోనల్ కమిషనర్ చంద్రకళతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అధికారు లు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ నిధులను ఆదా చేసేందుకు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి, రిజిస్ట్రేషన్ సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ ంసి అధికారులు, సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నెలకొన్న సమస్యలపై ప్రజాజ్యోతి అవిశ్రాంత పోరాటం

**- వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 23 (ప్రజాజ్యోతి)** అక్షరాన్ని ఆయుధంగా మలచి సమాజంలో నెలకొన్న సమస్యలపై అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తున్నా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక ముందు వరసలో ఉంటుందని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి అన్నారు. శుక్రవారం వనస్థలిపురం లోని ఆయన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాస్ తో కలిసి ప్రజా జ్యోతి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను వెలికితీయడంలో పత్రికలు ముఖ్య భూమిక పోషిస్తాయని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాయన్నారు. తాను ప్రజా జ్యోతి దినపత్రికలో ప్రచురితమవుతున్న వార్త కథనాలను చూస్తుంటానని, సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్ వ్రాసే వార్తలు ఆసక్తికరంగా ఉంటాయన్నారు. ప్రజాజ్యోతి దినపత్రిక పాఠకులకు కావలసిన అన్ని అంశాలను పొందుపరిచి అందిస్తే పాఠకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో ఉదయం రిపోర్టర్ రాపోలు లింగస్వామి, నీలగిరి వార్త రిపోర్టర్ ఆంజనేయులు, సురేష్ పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులకు శ్రీకారం

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు ఒక కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల నూతన మంచినీటి పైప్ లైన్ పనులకు మరియు యు. జీ. డీ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్. బి. నగర్ శాసనసభ్యులు . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు. దానిలో భాగంగా నర్సింహాస్వామి కాలనీ, మల్లికార్జున హిల్స్, రామాంజనేయ కాలనీ, సహదేవ్ సింగ్ నగర్, ఆనంద్ నగర్ నుంచి ఫతుల్ల గూడ పోయే దారిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి పలు కాలనీలు ముంపునకు గురయ్యేవని ప్రస్తుతం బాక్స్ డ్రైన్స్, ట్రంక్ లైన్స్ నిర్మాణల వల్ల ముంపు సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం జరిగింది అని అన్నారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీశ్, ఆజాద్, సీతా రాములు, పీ. ఎం. ఆర్. రాజు, శ్యామ్, భాస్కర్ మరియు పలు కాలనీల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు రామ్ చందర్, యాదయ్య, సత్తిరెడ్డి, పాండు, వెంకటరమణ, మధుగౌడ్, నవీన్ రెడ్డి డివిజన్ పరిధిలోని మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# స్టార్ట్ ఎర్లీ - గో స్లోలీ - రీచ్ సేఫ్లీ: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్

## -ఇంటికి క్షేమంగా చేరడమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం





**శేరిలింగంపల్లి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, అన్నారు. అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కూకట్ పల్లి రంగధాముని/ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..లి "స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన అరైవ్ అలైవ్'' కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్?లో హెచ్?ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన "అరైవ్ అలైవ్"లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే" మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు.

కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ × రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్?ఎస్?ఆర్ గార్డెన్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు.

మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గార్డెన్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్?బీ కాలనీలలో బ్లాక్ స్పాట్?లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్? స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, "పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్?టీఓ ఇన్?స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టరో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తానని, 'ఇతరుల శ్రేయస్సును, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు నా వంతు సహకారం అందిస్తానని దృఢసంకల్పంతో ప్రమాణం చేస్తున్నాను అని ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్యాహించారు. 'అరైవ్ అలైవ్' -- ప్రతీ ప్రయాణం సురక్షితంగా ముగియాలనే సంకల్పంతో సైబరాబాద్ పోలీసులు ప్రజలతో కలిసి రహదారి భద్రతకు నిబద్ధత తో ముందుకు సాగుతున్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ ధరించండి, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు, మె

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్



**చేవెళ్ల జనవరి 23(ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మునిసిపల్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, చేవెళ్ల పట్టణానికి చెందిన బిఆర?స్ యువ నాయకుడు అత్తెలి భాస్కర్ రెడ్డి ఊరెళ్ళ వార్డు కు చెందిన కావలి చిన్న విష్ణు, పెద్ద విష్ణు, కావలి రామచంద్రయ్య, నర్సింహులు, ప్రభు, బీజేపీ నుంచి సునుగంటి గాంధీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాల ని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేస్తూ కాంగ్రెస్ జెండా ఎగర వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, గుడుపల్లి రవికాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, ఊరేళ్ల మాజీ సర్పంచ్ జహంగీర్, సీనియర్ నాయకులు కుంచం శివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సునుగంటి కుమార్, ఉబ్బిడి ఆనందం, ఆలూర్ నర్సింలు, నాయకులు కర్నె ఆత్మలింగం, పామేన శివకుమార్, సోమేశ్, యూనిస్, ఇస్మాయిల్, రాజు, యూసుఫ్, రవి, సతీష్, శ్రీపాల్, ఆలూరు వంశీ యాదయ్య, వీరేశం, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ తో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి - బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్యా నాయక్

## - విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి క్రమశిక్షణను అలవర్చుకోవాలి



**కుల్కచర్ల, జనవరి 23 ప్రజాజ్యోతి** కుల్కచర్ల మండల కేంద్రములో వివేకానంద విద్యాసంస్థల ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అండర్ -16 విభాగంలో కబడ్డీ క్రీడ ఎంపిక కార్యక్రమంలో బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గట్యా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు క్రీడ ప్రావీణ్యం పొందాలని, క్రమశిక్షణతో మెలగాలని, విద్యాబుద్ధులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు క్రీడాభివృద్ధికి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ ప్రతినిధులు కే. రవీందర్ నాయక్, యం. రవీందర్ నాయక్, జిల్లా జేఏసీ కన్వీనర్ గాంగ్యనాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాష్ నాయక్, సక్రునాయక్ పాల్గొన్నారు.

# కొత్తచెరువు నాలా కబ్జా.. నాలాలో బేస్మెంట్ నిర్మాణం

## - పట్టించుకోని ఇరిగేషన్ మున్సిపల్ శాఖ అధికారులు

**పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ లోని కొత్తచెరువు నాలా మరోసారి కబ్జాకు గురైంది. ఒకవైపు మున్సిపల్ శాఖ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి షోకాజ్ నోటీసులు ఇచ్చిన తాజాగా కొత్త చెరువు నాల మరో చోట కబ్జాకు గురైంది. పరిగి మున్సిపల్ రోజురోజుకు విస్తరిస్తూ అభివృద్ధి చెందడంతో అడిగేవారే లేరంటూ నాలాను ఇష్టం వచ్చినట్టుగా కబ్జా చేస్తున్నారు. ఈ తంతు రెండు మూడు రోజులుగా పరిగి మున్సిపల్ హైవే రోడ్డు పక్కనే జరుగుతున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు తమ కేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అంటూ మున్సిపల్ పై ప్రజలు తప్పుపడుతున్నారు. కొత్తచెరువు వరద నీదంతా సాయిరాం కాలానికి వస్తుంటే ఈ నాలాను మరింత చిన్నదిగా చేస్తూ అక్రమ కట్టడాలు చేయడం కరెక్ట్ కాదంటున్నారు. ఓవైపు స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కొత్తచెరువును పునర్నిర్మించి బోటింగ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఉంటే అధికారులు మాత్రం ఆయన ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారంటూ మున్సిపల్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు స్పందించి కొత్తచెరువు నాలాలో కడుతున్న బేస్మెంట్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు. అలాగే కొత్తచెరువు నాలా బఫర్ జోన్ సరిహద్దులు ఏర్పాటు చేసి కాలువను కాపాడాలని సమీప పొలాల రైతులు కోరుతున్నారు.



# పిజిక్స్ లో డాక్టరెట్ పట్టా పొందిన సి హెచ్ కిషన్

## -అభినందించిన తాండూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ వసంత కుమారి



**తాండూరు జనవరి 23 ప్రజా జ్యోతి : –** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న సి హెచ్ కిషన్ కు డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ వసంత కుమారి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడుగా సేవాలందిస్తున్న సి హెచ్ కిషన్ ఫిజిక్స్ విభాగంలో మధ్యప్రదేశ్ లోని శ్రీకృష్ణ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందడం అభినందనీయమన్నారు . ఫిజిక్స్ విభాగంలో లెక్చరర్ గా సేవలు అందజేస్తున్న కిషన్ విజిల్ మోడ్ తరంగాల ప్రేరణతో భూమి యొక్క మాగ్నెటోస్పియర్, ఎలక్ట్రాన్ పిచ్ యాంగిల్ స్కాటరింగ్ యొక్క సంక్లిష్టతల అధ్యయనం" అనే అంశంపై మధ్యప్రదేశ్ లోని శ్రీకృష్ణ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కడి ప్రొఫెసర్ అరవింద్ కుమార్ పర్యవేక్షణలో " చేసిన పి. హెచ్.డి. పరిశోధన విజయవంతంగా పూర్తయిందని చెప్పారు. గత సోమవారం రోజు విశ్వవిద్యాలయంలో సి హెచ్ కిషన్ నిపుణుల సమక్షంలో నిర్వహించిన ఫైనల్ వైవా లో కూడా విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. దీంతో అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సి హెచ్ కిషన్ కు డాక్టరేట్ పట్టా అందజేస్తున్నట్టు శ్రీకృష్ణ విశ్వవిద్యాలయం నిర్వాహకులు ఒక్క ప్రకటనలో వెల్లడించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ వసంత కుమారి, డాక్టరెట్ పట్టా పొందిన సి హెచ్ కిషన్ ని సన్మానించి ప్రశంసించారు. కళాశాలకు చెందిన అధ్యాపకులకు డాక్టరేట్ లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల ఉద్యోగులు పరిశోధనపై చూపిన నిబద్ధత అంకితభావం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనా అధికారి ఎండి సులేమాన్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మణ్, ఎస్ మహేందర్ రెడ్డి, జి సంగమేశ్వర్, డాక్టర్ డి నారాయణరావు, ఆధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు డాక్టరేట్ పొందిన ఫిజిక్స్ లెక్చరర్ సి హెచ్ కిషన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రమాణం చేయించారు.

# ఇసుక తరలిస్తున్న లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

## -భారీ యంత్రాలతో అక్రమంగా ఇసుక తరలింపు

## -రానున్న వేసవిలో నీటి సమస్యకు ఎవరు బాధ్యులు

## -ఆగ్రహించిన చంద్రవంచ గ్రామస్తులు



**తాండూరు జనవరి 23 ప్రజా జ్యోతి :–** తాండూర్ మండలం చంద్రవంచ గ్రామ శివారులోని కాగ్న నది నుండి కొందరు కాంట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తెలుసుకున్న స్థానిక ప్రజలు సోమవారం అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే ఓ బడా కాంట్రాక్టర్ వికారాబాద్ లో జరిగే అభివృద్ధి పనుల కోసం అంటూ అడ్డు అదుపు లేకుండా భారీ యంత్రాల సహాయంతో భారీ లారీలలో ఇసుక తరలిస్తున్నారని స్థానికులు చెప్పారు. పదుల సంఖ్యలో లారీలను తీసుకువచ్చి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు స్థానిక ప్రజలు చెప్పారు. భారీ యంత్రాల సహాయంతో ఇసుకను తరలించడానికి స్థానిక ప్రజలు అడ్డుకోవడంతో అక్కడి నిర్వాహకుల ద్వారా విషయం తెలుసుకున్న కరన్ కోట్ ఎస్సై వినోద్, తాండూర్ తాసిల్దార్ తారసింగ్ అక్కడికి చేరుకొని ఇసుక తరలింపు కోసం ఏ విధమైన అనుమతులు ఉన్నాయి అనేదానిపై ఆరా తీశారు. అనుమతులు పొందిన పత్రాలను చూపించి ఇసుక ఎక్కడికి తరలించేది ఏ విధంగా తరలించాలనే దానిపై పూర్తి


# పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పశు వైద్య అధికారి సదానందం



**ధారూర్ జనవరి 23(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామ పశువైద్యశాలను జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సదానందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశువైద్యశాలలో అందుతున్న సేవలు, మందుల నిల్వలు రికార్డుల నిర్వహణ సిబ్బంది హాజరు తదితర అంశాలను ఆయన సవివరంగా పరిశీలించారు. పశు వైద్యశాలలో రైతులు, పశుపాలకులకు అందించాల్సిన వైద్య సేవలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయంపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పశువులకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు. టీకాల కార్యక్రమం, అత్యవసర చికిత్సలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య అధికారి సదానందం మాట్లాడుతూ...పశుపాలకుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పశువులపై ఆధారపడి జీవిస్తున్నారని,అందుకే పశువైద్యశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. అలాగే మందుల కొరత లేకుండా చూసుకోవాలని, పశువైద్యశాల పరిశుభ్రతను కాపాడాలని,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచనలు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీతో పశు వైద్యశాల సిబ్బంది అప్రమత్తమయ్యారు. జిల్లా స్థాయి అధికారులు తరచుగా ఇలాంటి తనిఖీలు నిర్వహించడం ద్వారా పశుపాలకులకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబ్జి రామ్. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణ కార్యక్రమం

## -ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే టిఆర్ ఆర్





**పరిగి, జనవరి 23 (ప్రజాజ్యోతి):** విద్యారణ్యపూరి (తుంకుల్ గడ్డ)లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందించాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సూచన చేశారు. ఎన్నికలు ముగిశాయని, ఇకపై రాజకీయాలకు భిన్నంగా గ్రామాభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలని ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన నిధుల మంజూరులో తన పూర్తి సహకారం ఉంటుందని, పరిగి పంచాయతీలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని అన్నారు.

# తాండూరు పట్టణంలో లారీ బస్సు ఢీ


## -డ్రైవర్, కండక్టర్ కు గాయాలు

## -ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

## -పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్టీసీ అధికారులు







**తాండూరు జనవరి 23 ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా తాండూరు బస్ స్టేషన్ సమీపంలో ఓ పెద్ద ప్రమాదం తప్పింది. ప్లై ఓవర్ బ్రిడ్జి నుండి వేగంగా వస్తున్న లారీ ప్రయాణికులతో వెళుతున్న తాండూరు ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరూ కంగుతు న్నారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆర్టిసి ఉద్యోగులు పరిశీలించగా డ్రైవర్ నారాయణ, కండక్టర్ యాదమ్మ, మరో ముగ్గురు ప్రయాణికులకు గాయాలైనట్లు గుర్తించారు. వెంటనే చికిత్స కోసం తాండూరు జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్థానికులు, పోలీసులు ఆర్టీసీ ఉద్యోగులు తెలిపిన విరాల ప్రకారంతాండూరు బస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తాండూరు నుండి మెట్లకుంట వెళ్లే బస్సు నంబర్ టీజీ 05 జెడ్ 0102 గల బస్సు రోడ్డు క్రాసింగ్ చేస్తుండగా కోడంగల్ నుండి తాండూరు వైపునకు అతి వేగంగా వస్తున్న లారీ ఆ బస్సును ఢీ కొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోయినప్పటికీ డ్రైవర్ ఎస్ నారాయణ, కండక్టర్ మరో ముగ్గురు ప్రయాణికులకు మాత్రం తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు చెప్పారు. చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ప్రమాదానికి గురైన లారీని పట్టణ పోలీస్ లు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఆర్టిసి అధికారులు లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా అతి వేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

## రాపోలు లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం...



**పరిగి, జనవరి 21 (ప్రజాజ్యోతి):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిగి మండలం రాపోలు గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జాతియ ఓటర్ల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ విద్యార్థులతో ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్ కార్యాచరణ పై చదువు పట్ల సమాజ అవగాహన వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్ రాజేష్, గ్రామ కార్యదర్శి బిచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నవీన ఆదర్శ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు:



**కొడంగల్ జనవరి 23 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండల కేంద్రంలో గల నవీన ఆదర్శ హై స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు . వసంత పంచమి వేడుకల్లో భాగంగా చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు . అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి ని నిర్వహించారు. ముందుగా స్కూల్ ఫౌండర్ డి. లక్ష్మివెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తో కలసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విద్యార్థులకు ఉచితక్షరభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బుక్కులు ,పంపిణీ చేశారు. అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేషధారణతో ఎంతగానో ఆకట్టుకున్నారు . స్కూల్ ఫౌండర్, ప్రిన్సిపల్, విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. నవీన ఆదర్శ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .



# ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు ఓటు హక్కు

### నిజాయితీతో, నిర్భయంగా వినియోగించాలి.

### -ధారూర్ తహసీల్దార్ సాజీదా బేగం.

**ధారూర్ జనవరి 23( ప్రజా జ్యోతి )**

16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించిన ధారూర్ మండల తహసీల్దార్ ఈ సందర్బంగా సాజీదా బేగం మాట్లాడుతూ...ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణవాయువు అయినటువంటి ఓటు హక్కును ప్రతి పౌరుడు నిజాయితీతో నిర్భయంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం అని పేర్కొంటూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని,తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయం, ముందు 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి,ఓటరు ప్రతిజ్ఞ గావించడమే కాకుండా భవిష్యత్తు ఓటర్లకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారా ప్రజలే పాలనను నిర్ణయిస్తారని,ఓటు వేయడం ప్రతి పౌరుని ముఖ్యమైన బాధ్యత అని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది



విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - తమకు అనుకూలంగా ఉండే పత్రికలకు మాత్రమే సమాచారం. ఇస్తున్న తాహా సిల్దార్. మొన్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్. నేడు జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని కార్యక్రమంలు నిర్వహించి కొంతమంది అనుకూల పత్రిక విలేకరులకు సమాచారం ఇస్తున్న తాహసిల్దార్.

# రైతుల సంక్షేమం కోసమే ఆత్మ కమిటీ

### -బీదలకు పని చేసిందే కాంగ్రెస్

### -పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తాం

### ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ జనవరి 23 ప్రజా జ్యోతి** రైతులకు సంక్షేమ కోసమే ఆత్మ కమిటీ అని బీదలకు పనిచేసే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు బషీరాబాద్ మండలంలోని గుర్రాల అనంతమ్మ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నూతనంగా ఏర్పాటైన ఏటీఎంఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ చైర్మన్ రెడ్డి ఘనపూర్ పట్లోళ్ల శంకర్ రెడ్డి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని రైతు బీమా రైతు భరోసా రైతులకు యంత్రాలకు సబ్సిడీ పామాయిల్ వంటివి ఎన్నో సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. బషీరాబాద్ మండలంలో ఎన్నో నిధులతోనే అభివృద్ధి చేయడం జరుగుతుందని బషీరాబాద్ టు తాండూర్ బషీరాబాద్ టు మైల్వార్ ? బషీరాబాద్ టు కరన్ కోట్, జుంటుపల్లి టు మైల్వార్ డబుల్ రోడ్డు పనులు చేయడం జరుగుతుందని అన్నారు. బషీరాబాద్ మండలాన్ని ? రోడ్ల అభివృద్ధితో ముందు ఉంచుతున్నామని పేర్కొన్నారు. జీవన్గి రైతులకు అప్రోచ్ రోడ్ భూమి కోల్పోయిన రైతులకు కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని ?విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని. ప్రతి పేదోడికి సన్నబియ్యం అందించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఇంటిగ్రేడ్ స్కూల్ 250 కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. మహిళలకు డ్వాక్రా భవనాలకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని. గత బిఆర?స్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్నో అప్పులు చేయడం జరిగింది. తాండూర్ నియోజకవర్గం లో ఉత్తి ప్రోసిడింగ్లు మాత్రమే కాలి శిలపల కాళ్లకు మాత్రమే దర్శనం ఇవ్వడం జరిగింది తాండూరు అంటేనే కాంగ్రెస్ గడ్డ అని అన్నారు. గత ప్రభుత్వంలో పేదోడికి ఒక రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేక పోయింది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఒక్క కుటుంబంలో రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్, బుయ్యాని సత్యనారాయణ రెడ్డి డి ఏ ఓ రాజారత్నం, డిసిసి వైస్ చైర్మన్ ? రవి గౌడ్, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, వెంకట్రాంరెడ్డి, అజయ్ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, కాలిద్, మాణిక్ రెడ్డి నర్సిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పుట్టాపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు.

**కులకచర్ల, జనవరి 23 ప్రజా జ్యోతి** కులకచర్ల మండల కేంద్ర పరిధిలోని పుట్టపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు . వసంత పంచమి వేడుకల్లో భాగంగా చిన్నారులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు . ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహుదూర్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తో కలసి సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విద్యార్థులకు ఉచితక్షరభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బుక్కులు ,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుజా నాయక్, ఉపసర్పంచ్ లల్ బహదూర్ శాస్త్రి, జే విష్ణువర్ధన్, బోయిని గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు రాములు, గొల్ల రఘు, చిల్ల వినయ్, చిల్ల రవి, ఉప్పరి వెంకట రాములు, వివో ఏ బంకిటి గోపాల్ రెడ్డి, బోయిని కేశవులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఐతమ్మ, ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

